క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే చవితి శుభాకాంక్షలు


రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: పాతపట్నం నియోజకవర్గంలోని అన్నివర్గాల వారికి పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వినాయక చవితి శుభాకాంక్షలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విఘ్నాలు తొలగిపోయి మంచి జరగాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని కోరారు.

వినాయక ఆలయానికి వెండి కిరీటం వితరణ


వెండి కిరీటంతో అర్చకులు

సారవకోట: అవలింగిలోని విజయ గణపతి ఆలయానికి టెక్కలి గ్రామానికి చెందిన పేకల వెంకటరమణ వెండి కిరీటాన్ని బహూకరించారు. శనివారం వినాయక చవితి పురస్కరించుకుని స్వామివారి మూలవిరాట్‌కు పెట్టేందుకు కిరీటాన్ని అందించినట్లు అర్చకులు జానీ ప్రసాద్‌శర్మ తెలిపారు.

జీవో నంబర్-5ను రద్దు చేయాలి


ధర్నా చేస్తున్న స్టాఫ్‌నర్సులు

నరసన్నపేట: ఏరియా, కమ్యూనిటీ ఆస్పత్రుల్లో కాంట్రాక్టు పద్ధతిలో స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న వారికి రెగ్యులర్ చేయాలని, స్టాఫ్ నర్సులకు నష్టాన్ని కలిగించే ప్రభుత్వం అమలు చేస్తున్న జీవో నంబర్ ఐదును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సులు ఆందోళనకు దిగారు. శుక్రవారం నరసన్నపేట ఏరియా ఆస్పత్రి వద్ద కాంట్రాక్టులో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు ధర్నా చేశారు. ఇదే పద్ధతి కొనసాగితే నిరవధికంగా సమ్మె చేస్తామని హెచ్చరించారు. స్టాఫ్ నర్సులు ఎల్.ఉమా, ఎస్ భవానీ, సీహెచ్ సుజాత, ఎం.పవిత్ర, ఎస్.రాజేశ్వరి, ఎస్.వరలక్ష్మి, కె.రమణమ్మ ఉన్నారు.

ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటించాలి


మాట్లాడుతున్న సీఐ ప్రసాదరావు

కొత్తూరు: గణపతి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా కమిటీ సభ్యులు ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటించాలని స్థానిక సీఐ చింతా ప్రసాదరావు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అనుమతి తీసుకున్న వారుమాత్రమే మండపాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా మండపాలు ఉండాలన్నారు.

పురుగు మందుల దుకాణాలు పరిశీలన

బూర్జ: మండలంలోని కొల్లివలస సోమశేఖర్ స్టోర్స్, కేకే రాజపురంలోని శ్రీలక్ష్మి నరసింహ ట్రేడర్స్ ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపారులు విధిగా నిబంధనలు పాటించాలన్నారు. దస్త్రాలు, గోడౌన్‌లో ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. తనిఖీలలో భాగంగా యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నమూనాలు సేకరించారు. వీటిని విశాఖలోని రీజినల్ కోడింగ్ సెంటర్‌కు పంపించనున్నట్టు చెప్పారు. బూర్జ, పాలవలస వీఏఏలు ఉన్నారు.

పౌష్టికారహారంతోనే ఆరోగ్యం

పాతపట్నం: పౌష్టికాహారంతోనే ఆరోగ్యమని పాతపట్నం సీడీపీవో టి.విమలారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాతపట్నం-6 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య సూచనలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారహారం తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎక్కువగా ఆకుకూరలు, కోడిగుడ్లు, చిక్కి వంటి పదార్థాలను తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ జి.అనూరాధ, కార్యకర్తలు బి.లక్ష్మి, భారతిలు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

బూర్జ: వైకుంఠపురం గ్రామంలో సర్పంచ్ బొడ్డేపల్లి వెంకట సత్యం ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుద్ధ్య పనులు శుక్రవారం చేపట్టారు. ఇందులో భాగంగా దోమల నివారణ మందులను కాలువలు, వీధుల్లో పిచికారీ చేయించారు. అక్కులపేట పీహెచ్‌సీ సిబ్బంది పర్యవేక్షించారు. అనంతరం అల్లిపల్లిగూడలో పీఎం జన్ ధన్ గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సూర్యకుమారి ఉన్నారు.

శ్రీముఖలింగంలో పారిశుద్ధ్య పనులు

జలుమూరు: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండగలమని పంచాయతీ విస్తరణాధికారి ఉమామహేశ్వరరావు అన్నారు. శ్రీముఖలింగంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టారు. కాలువలు, వీధుల్లో చెత్తలను జేసీబీతో తొలగించి బ్లీచింగ్ చల్లించారు. సర్పంచ్ టి.సతీష్ కుమార్, కార్యదర్శి జమున, సిబ్బంది ఉన్నారు.


నరసన్నపేట: గుండవల్లిపేట నుంచి వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్న యువకులు


హిరమండలం వినాయక విగ్రహాలను మండపాలకు తరలిస్తున్న భక్తులు


జలుమూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతులు


సారవకోటలో ట్రాక్టర్‌లో తరలిస్తున్న భారీ వినాయక విగ్రహం


నరసన్నపేట: కోమర్తి వద్ద వినాయక ప్రతిమను వాహనం వద్దకు తరలిస్తున్న కళాసీలు

తొలిపూజకు వేళాయె..

హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే తొలిపండుగ వినాయక చవితి. శనివారం జరుపుకోనున్న గణపతి పూజలు, నవరాత్రి ఉత్సవాల కోసం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. గణనాథుని విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు భారీ మండపాలు సిద్ధమయ్యాయి. వాటికి విద్యుత్ వెలుగులను అమర్చారు. మరోపక్క పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను పూజించాలని అధికారులు, పర్యావరణ ప్రియుల విజ్ఞప్తి మేరకు చాలా చోట్ల మట్టి విగ్రహాల పంపిణీ శుక్రవారం జోరుగా సాగింది. అలాగే మండపాల్లో ఉంచేందుకు భారీ విగ్రహాలను వివిధ వాహనాల్లో గ్రామాలకు ఉత్సాహభరిత వాతావరణంలో.. యువకుల సందడి మధ్య తరలించారు.


పొందూరు:తాడివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మట్టి విగ్రహాలను చూపుతున్న విద్యార్థులు


కొత్తూరులో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు


ఎల్.ఎన్.పేట: మట్టి వినాయక బొమ్మలు పంపిణీ చేస్తున్న బిజేపీ నాయకులు


పాతపట్నం: మట్టి వినాయకుడు విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు


హిరమండలంలో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు


పొందూరు: కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు


ఆమదాలవలస: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విగ్రహాలు అందిస్తున్న క్లబ్ మాజీ గవర్నర్ జి.కె.వెంకటేశ్వరరావు


నరసన్నపేట: మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న నేచర్ సేవ్ సొసైటీ ప్రతినిధులు


నరసన్నపేట:పద్మావతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ


ఆమదాలవలస: పట్టణంలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న జనసేన ఇన్‌చార్జి రామ్మోహన్‌రావు


ఎల్.ఎన్.పేట: మట్టివినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు


ఆమదాలవలస: పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేస్తున్న మండపం


ఎల్.ఎన్.పేట:చింతలబడవంజ వద్ద సిద్ధం చేస్తున్న మండపం


బూర్జ రెల్లివీధిలో సిద్ధమవుతున్న మండపం


ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో చిన్నారులు సిద్ధం చేస్తున్న మండపం

మార్కెట్‌కు చవితి శోభ

వినాయక చవితి నేపథ్యంలో మార్కెట్‌లు శుక్రవారం జనాలతో కళకళలాడాయి. పూజా సామగ్రి, ఇళ్లలో పూజల కోసం గణపతి విగ్రహాలు, డెకరేషన్ సామాన్లు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో దుకాణాలు, రోడ్లు రద్దీగా మారాయి. వివిధ పండ్లు, పత్రి, పువ్వులు, బొమ్మల ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ వీటిని ఎవరూ పట్టించుకోకుండా కొనుగోలు చేశారు. పల్లెలు, పట్టణాలనే తేడాలేకుండా వీధివీధినా సందడి వాతావరణం నెలకొంది.


కొత్తూరు: కిటకిటలాడుతున్న కొత్తూరు మార్కెట్


నరసన్నపేట: రద్దీగా ఉన్న నరసన్నపేట బజారు వీధి


ఎల్.ఎన్.పేట:మండల కేంద్రంలో పత్రి, పూలు, ప్రతిమల విక్రయం


నరసన్నపేట: పండ్లు కొనుగోలు చేస్తున్న మహిళలు


హిరమండలం: పూలు కొనుగోలు చేస్తూ..


పాతపట్నం: మార్కెట్‌లో పూజాసామగ్రి విక్రయాలు చేస్తున్న దృశ్యం


హిరమండలం: మార్కెట్లో పూజా సామగ్రిని కొనుగోలు చేస్తున్న భక్తులు

కూరగాయల షాపుల వద్ద పరిశుభ్రత పాటించాలి

నరసన్నపేట: కూరగాయల షాపుల వద్ద అపరిశుభ్రత అధికంగా ఉంటుందని..దీంతో అంటువ్యాధులు వ్యాపించడానికి కారణమవుతుందని అధికారులు అన్నారు. కూరగాయల దుకాణాల యజమానులు ఇష్టానుసారంగా షాపులు ముందుకు వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయ కలిగిస్తున్నారని.. ఇదే పద్ధతి కొనసాగితే షాపులకు తాళాలు వేస్తామని నరసన్నపేట పంచాయతీ ప్రత్యేక అధికారి కవిత, ఎంపీడీవో మధుసూదనరావు, సర్పంచ్ బూరల్లి శంకర్ కూరగాయల షాపుల యజమానులకు హెచ్చరించారు. శుక్రవారం ముందుగా కూరగాయల షాపుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం షాపులను పరిశీలించి హెచ్చరికలు జారీ చేశారు.

కూరగాయల షాపు వద్ద డస్ట్ బిన్నులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. చెత్తను బయటవేకుండా డస్టబిన్నుల్లో వేసుకోవలన్నారు. బయట వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంత


కూరగాయల షాపుల యజమానులతో మాట్లాడుతున్న అధికారులు

విస్తీర్ణానికి ఆక్రమణ పన్ను చెల్లిస్తున్నారో ఆ స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలని.. ముందుకు, వెనక్కి వస్తే షాపులు తొలగిస్తామని స్పష్టం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవో ద్రాక్షాయిని, ఉప సర్పంచ్ ఎస్.కృష్ణబాబు, వార్డు సభ్యులు నీలం ఉన్నారు.

బాధ్యతారాహిత్యంగా పనిచేస్తే చర్యలు

సరుబుజ్జిలి: సమావేశాలకు అరకొర సమచారంతో వస్తే అధికారులుపై చర్యలు తీసుకొంటానని ఎమ్మెల్యే కూన రవికుమార్ హెచ్చరించారు. మండలంలోని చిగురువలస గ్రామపంచాయతీ వెన్నెలవలస గిరిజన గ్రామంలో శుక్రవారం అధికారులు నిర్వహించిన పీఎమ్ జన్‌మన్ ధార్మినిక కార్యాచరణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. వెన్నెలవలసలో ఎన్ని గృహాలున్నాయి, ఎంతమంది ఉన్నారు, అందుతున్న మౌలిక వసతులు గురించి అవగాహన లేకపోవడం ఏమిటని చిగురువలస పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో పనిచేస్తే చర్యలు తప్పవన్నారు. గృహ నిర్మాణ శాఖ అందించిన వివరాలు కూడా స్పష్టంగా లేవని, అసలు ఏ అర్హతతో ఉద్యోగంలోకి


అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

వచ్చావని ఏఈని ప్రశ్నించారు. ఎస్టీ కులాల వివరాలు సక్రమంగా ఎందుకు సేకరించలేదని వీఆర్వో రామారాజును అడిగారు. ఎంపీడీవో మురళీమోహన్‌కుమార్, తహసీల్దార్ మధుసూదన పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో సమస్యల గుర్తింపు

సారవకోట: పీఎం జన్‌మన్ కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాలలో సమస్యలు గుర్తించనున్నట్లు ఎంపీడీవో ఆర్.రాంబాబు తెలిపారు. పెద్దలంబ గ్రామంలో పీఎం జన్‌మన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం జన్‌మన్ కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలు గుర్తించడంతో పాటు పలు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ గ్రామ సభలకు మండలస్థాయి అధికారులు హాజరు కాకుండా తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని 'సాక్షి'లో గురువారం కథనం ప్రచురితం కావడంతో ఎంపీడీఓ పెద్దలంబలో జరిగే ఈ


మాట్లాడుతున్న ఎంపీడీవో రాంబాబు

కార్యక్రమానికి హాజరయ్యారు. సర్పంచ్ ఇప్పి షణ్ముఖరావు, పంచాయితీ కార్యదర్శి గౌరీ శంకర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుమలత ఉన్నారు.

కష్టపడి పనిచేస్తే గుర్తింపు

పాతపట్నం: ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి, పాఠశాలకు పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయుడు బి.సింహచలం అన్నారు. కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న జన్ని కృష్ణ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్నారు. దీంతో ఆయనను శుక్రవారం పాఠశాలలో సిబ్బంది సన్మానించి అభినం


ఉత్తమ ఉపాధ్యాయుడు కృష్ణను సన్మానిస్తున్న సిబ్బంది

దించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, మహాలక్ష్మి, మురళీ, లక్ష్మణరావు, శ్రీరామమూర్తి, కమలమ్మ, జగన్, ప్రసాద్ ఉన్నారు.

కృష్ణదాస్ పరామర్శ

నరసన్నపేట: మండలంలోని చెన్నాపురం, బాడాంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం పరామర్శించారు. చెన్నాపురంలో మల్లా విశ్వనాథ తల్లి అన్నపూర్ణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకొని పరామర్శించారు. అలాగే బాడాంలో అనారోగ్యంతో బాధపడుతున్న తామాడ తిరుపతిరావు, పేడాడ పద్మలను పరామర్శించారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింతు రామారావు నాయకులు


చెన్నాపురంలో విశ్వనాథాన్ని పరామర్శిస్తున్న కృష్ణదాస్ తదితరులు

రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, బార్ల వేణుగోపాలరావు, పోలాకి నర్సింహమూర్తి, డోల గోవిందరావు, కింతలి చలపతిరావు ఉన్నారు.

వర్తకసంఘం అధ్యక్షునిగా దొరబాబు



సరుబుజ్జిలి: మండల వర్తక సంఘం అధ్యక్షునిగా సరుబుజ్జిలి గ్రామానికి చెందిన యండ అన్నందొర నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. వర్తక సంఘాలకు వ్యాపారపరమైన సమస్యలు వచ్చినపుడు కలసికట్టుగా పనిచేసి సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యక్షుడు అదపాక రామస్వామి, కార్యదర్శి పాతిని రామారావు, సహాయ కార్యదర్శులు ప్రభాకర్, శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నరసన్నపేట: ఆటో డ్రైవరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు అన్నారు. అందరూ సహకరిస్తే నరసన్నపేట పట్టణంలో ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చునని అన్నారు. పోలీసు సర్కిల్ కార్యాలయంలో టౌన్‌లో ఉన్న వివిధ ఆటో స్టాండ్ డ్రైవర్లతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

వాహనం నడిపే సమయంలో యూనిఫాం వేసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని, ఆటోల్లో సౌండ్ బాక్స్‌లు ఉంచకూడదని, వాహనానికి చెందిన అన్ని పేపర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలు ఎక్కడ వినియోగించినా,


డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

విక్రయాలు చేస్తున్నా తమ దృష్టికి తీసుకురావాలని, సంబంధిత వ్యక్తుల పేర్లను రహస్యంగా ఉంచడంతోపాటు తగిన నగదు బహుమతి ఇస్తామన్నారు. డ్రైవర్లు విధిగా క్రమశిక్షణ పాటించాలన్నారు.

గిరిజన గ్రామాల సందర్శన


సమస్యలు తెలుసుకుంటున్న బుచ్చిబాబు

హిరమండలం: గిరిజన గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు అన్నారు. పెద్దగూడ పంచాయతీ పరిధిలోని ఎగువగూడ, పాండ్రమానుగూడ, బలదగూడ గ్రామాలను శుక్రవారం సందర్శించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గిరిజన గూడల్లో విద్య, వైద్యం, రహదారి సౌకర్యం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాయకులు డి.తేజా, ఎస్.శైలేష్, బుడ్డయ్య ఉన్నారు